పర్యావరణహిత గణనాథులు భేష్


112 అడుగుల ఆయుష్ గణపతి వద్ద వైఎస్సార్ సీపీ రీజనల్ కో ఆర్డినేటర్ వైవీ సుబ్బారెడ్డి

గాజువాక : గాజువాకలోని గణేషుని విగ్రహాలను వైఎస్సార్‌సీపీ రీజనల్ కో ఆర్డినేటర్ వైవీ సుబ్బారెడ్డి ఆదివారం దర్శించుకున్నారు. గ్లోబెక్స్ థియేటర్‌వద్ద ప్రతిష్ఠించిన 112 అడుగుల ఆయుర్ గణపతిని, లంకా మైదానంలోని 117 అడుగుల పంచముఖ మహాగణపతి విగ్రహాలను దర్శించుకొని రాష్ట్ర ప్రజలు సుభిక్షంగా ఉండాలని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం మాట్లాడుతూ గాజువాకలో ఏర్పాటు చేసిన ఆయుర్ గణపతి, అనంత పంచముఖ మహాగణపతి విగ్రహాలు భక్తులను ఆకర్షిస్తున్నాయన్నారు. విగ్రహాలను పూర్తిగా మట్టితో తయారు చేయడంద్వారా పర్యావరణ పరిరక్షణకు మేలు చేకూర్చినట్టయిందన్నారు. కార్యక్రమంలో జీవీఎంసీ గాజువాక జోనల్ కమిషనర్ పి.సింహాచలం, వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి తిప్పల దేవన్‌రెడ్డి, కార్పొరేటర్ తిప్పల వంశీరెడ్డి, ఉత్సవాల నిర్వాహకులు కొసిరెడ్డి గణేష్, బచ్చల త్రిమూర్తులు, నాయకులు పల్లా చినతల్లి, బోగాది సన్ని, ధర్మాల శ్రీను, బొడ్డ గోవింద్, గుడివాడ లతీష్, కోమటి శ్రీనివాసరావు, యువశ్రీ, రోజారాణి పాల్గొన్నారు.


విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ చేస్తున్న కాతా బాలకృష్ణ తదితరులు

గణపతి ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలి

పెదగంట్యాడ: సంకట మోచన గణపతి ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలని వైఎస్సార్ సీపీ నాయకుడు మంత్రి శంకరనారాయణ, గాంధీనగర్ అధ్యక్షుడు కాతా బాలకృష్ణ అన్నారు. జీవీఎంసీ 76వ వార్డు పరిధిలోని నడుపూరులో సంకట మోచన గణపతి ఆలయంలో వినాయక చవితి ఉత్సవాల్లో భాగంగా స్వామి వారిని విద్యా గణపతిగా ఆదివారం అలంకరించారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకుడు మంత్రి శంకరనారాయణ, గాంధీనగర్ అధ్యక్షుడు కాతా బాలకృష్ణ స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం విద్యార్థులకు పుస్తకాలు, పెన్నులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏటా ఇక్కడ వినాయక చవితి మహోత్సవాలను ఘనంగా నిర్వహించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రి శ్యాంప్రసాద్, ఆలయ కమిటీ అధ్యక్షుడు మంత్రి నరసింహమూర్తి, పీవీ నగేష్, రాజా,పోలయ్య తదితరులు పాల్గొన్నారు.


విద్యాగణపతిగా..


పంచముఖ మహాగణపతిని దర్శించుకొంటున్న సుబ్బారెడ్డి

క్లుప్తంగా

విశేష భస్మాలంకరణలో..


విశేష భస్మాలంకరణలో వినాయకుడు

అగనంపూడి: జీవీఎంసీ 85వ వార్డు పెదమడకలోని సంపత్ వినాయక ఆలయంలోని ఆదివారం గణనాథుడు భస్మాలంకరణలో అలంకరించారు. ఆలయ కమిటీ సారథ్యంలో వినాయకునికి రోజుకో రూపంలో అలంకరిస్తున్న విషయం తెలిసిందే.ఈ సందర్భంగా పెదమడక, అట్టవానిపాలెం, కొండయ్యవలస గ్రామాలకు చెందిన భక్తులు పూజలు చేశారు.

ఘనంగా సెయింట్ విన్సెంట్ డీ పాల్ జయంతి


పేదలకు నిత్యావసర సరకులు అందజేస్తున్న డీ పాల్ సొసైటీ ప్రతినిధులు

ఉక్కునగరం: సెయింట్ విన్సెంట్ డీ పాల్ జయంతి ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఉక్కునగరం డీ పాల్ సొసైటీ ఆధ్వర్యంలో స్థానిక క్రైస్ట్ ద సేవియర్ చర్చిలో సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఇందులో భాగంగా ఫాదర్ సాజీ, ఫాదర్ జాన్సన్, ఫాదర్ క్రిస్టీ, ఫాదర్ ప్రవీణ్ చేతుల మీదుగా వెంకటాపురం లెప్రసీ కాలనీ, అనకాపల్లి లెప్రసీ కాలనీలకు చెందిన పేద ప్రజలకు నిత్యావసర సరుకులు అందజేశారు. ఈ సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు చేశారు. కార్యక్రమంలో డీ పాల్ సొసైటీ సభ్యులు పి.ప్రసాదరావు, పి.వరప్రసాదరావు, ఎ. సూర్యప్రకాశరావు, బాలస్వామి పలువురు పాల్గొన్నారు.

మూల్యాంకన కేంద్రం తనిఖీ


మూల్యాంకన విధానం పరిశీలిస్తున్న రిజిస్ట్రార్ వి.కృష్ణమోహన్

ఏయూక్యాంపస్: ఆంధ్రవిశ్వవిద్యాలయంలో కేంద్రీయ మూల్యాంకన కేంద్రాన్ని ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య వి.కృష్ణమోహన్ ఆదివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆచార్యుల హాజరు, మూల్యాంకనం జరుగుతున్న విధానం ప్రత్యక్షంగా పరిశీలించారు. సెలవు రోజున సైతం ఆచార్యులు పూర్తిస్థాయిలో హాజరై పటిష్టంగా మూల్యాంకన ప్రక్రియను నిర్వహించడంపై సంతోషం వ్యక్తం చేశారు. మూల్యాంకన కేంద్రం అధికారులను ఈ సందర్భంగా అభినందించారు. మూల్యాంకన ప్రక్రియలో పాల్గొన్న ఆచార్యులతో ఆయన మాట్లాడారు.

'హ్యాపీ బర్త్‌డేలు' సంగీత విభావరి పోస్టర్ ఆవిష్కరణ

ఎంవీపీకాలనీ: ఈ నెల 26వ తేదీన నగరంలోని పౌరగ్రంథాలయం వేదికగా హ్యాపీ హ్యాపీ బర్త్‌డేలు సంగీత విభావరిని నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్‌ను ఘంటసాల స్పోర్ట్స్ అండ్ కల్చరల్ అసోసియేషన్ వ్యవస్థాపక కార్యదర్శి చెన్నా తిరుమలరావు, ఉపకార్ గ్రూప్ అధినేత, సకల కళాకారుల సంక్షేమ సంఘం గౌరవాధ్యక్షుడు కంచర్ల అచ్యుతరావు తదితరులు ఆదివారం లాసన్స్‌బే కాలనీలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తిరుమలరావు మాట్లాడుతూ 26వ తేదీ సాయంత్రం ఈ కార్యక్రమం జరుగుతుందన్నారు. ప్రఖ్యాత గాయనీగాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొని ప్రేక్షకులను అలరించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎల్ఐసీ డీవో బొమ్మిడి సత్యనారాయణ, గాయకుడు కేఎస్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర విధానాలను అడ్డుకుంటాం


ఉక్కు దీక్షలో కార్మికులను ఉద్దేశించి మాట్లాడుతున్న నాయకులు

కూర్మన్నపాలెం : విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ అంశం కార్మిక సంక్షేమానికి చేటు అని, కార్మికులందరు కేంద్ర ప్రభుత్వం ప్రజా, కార్మిక వ్యతిరేక విధానాలను ఐక్య పోరాటాలతో ఎదుర్కొంటామని విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ నాయకులు పేర్కొన్నారు. ఉక్కు ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కూర్మన్నపాలెం కూడలిలోని స్టీల్‌ప్లాంట్ ఆర్చ్ వద్ద జరుగుతున్న ఉక్కు రిలే నిరాహారీ దీక్షలు ఆదివారం నాటికి 955వ రోజుకు చేరుకున్నాయి. ఈ దీక్షలో సంస్థకు చెందిన పలు విభాగ కార్మికులతో పాటు విశాఖ భారత్ బచావో సభ్యులు సంఘీభావం తెలిపారు. కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా భారత్ బచావో రాష్ట్ర కార్యదర్శి మార్పు శరత్ మాట్లాడుతూ దేశ సంపదను కారుచౌకగా కట్టబెడితే ఫలితంగా మౌలిక సదుపాయాల కల్పనలన్నీ కార్పొరేట్ కంపెనీల చేతుల్లోకి వెళ్లి ప్రజలపై పన్నుల భారం పడుతుందన్నారు. ప్రజల సొమ్ముతో ప్రభుత్వరంగ సంస్థలను అభివృద్ధి చేసి ప్రైవేట్ వ్యక్తులకు అప్పగిస్తే వారు లాభాలను దండుకుని ప్రజలను ద్రోహం చేస్తారని విమర్శించారు. అనంతరం భారత బచావో రాష్ట్ర ఉపాధ్యక్షురాలు గూడూరి సీతామహాలక్ష్మి మాట్లాడుతూ అమరవీరుల ప్రాణత్యాగాలతో నిర్మించుకున్న ఉక్కు కర్మాగారాన్ని ఎన్ని త్యాగాలు చేసైనా కాపాడుకుంటామన్నారు. కార్యక్రమంలో విశాఖ జిల్లా అధ్యక్షులు వేమన, కార్యదర్శి శ్రీనివాసరావు, గుర్తింపు యూనియన్ ప్రధాన కార్యదర్శి డి.ఆదినారాయణ, ఏఐటీయూసీ నాయకులు కే.యస్.యన్, సీఐటీయూ నాయకులు అయోధ్య రామ్, శ్రీనివాసరాజు, వల్లి, ఐఎన్‌టీయూసీ నాయకులు నీరుకొండ రామచంద్రరావు, ఏపీసీయల్‌సీ నాయకులు శ్రీరామమూర్తి, ఏఏపీ నాయకులు శీతల్, భీంసేన్ వార్ నాయకులు చిన్నారావు, రవి, పోరాట కమిటీ నాయకులు, ఇతర కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

పోలియో నిర్మూలనకు రోటరీ సహకారం ఎనలేనిది

గాజువాక : పోలియో మహమ్మారి నిర్మూలన కోసం రోటరీ క్లబ్ అందిస్తున్న సహకారం ఎనలేనిదని ఆ సంస్థ జిల్లా గవర్నర్ ఆర్.సుబ్బారావు (దత్తు) పేర్కొన్నారు. గాజువాకలో ఆయన స్థానిక కమిటీ సభ్యులతో ఆయన ఆదివారం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ బాధ్యతను మరింత విస్తృతంగా నిర్వహించాల్సిన అవసరం ఉందన్నారు. దీనికోసం అవసరమైన నిధులను సమకూర్చడానికి సభ్యులు కృషి చేయాలన్నారు. క్లబ్ సభ్యులు కూడా ఉదారంగా విరాళాలను అందజేయాలన్నారు. సేవా కార్యక్రమాల్లో గాజువాక రోటరీ క్లబ్ నంబర్ వన్ స్థానాన్ని సొంతం చేసుకోవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు సీహెచ్.రిషీకేష్, ప్రతినిధులు తిరుపతిరావు, నారాయణరావు, శివన్నారాయణ, దాస్, తెంటు సత్యనారాయణ, కె.సత్యబాబు తదితరులు పాల్గొన్నారు.


రోటరీ గవర్నర్‌ను సత్కరిస్తున్న సభ్యులు

స్టీల్‌ప్లాంట్ సమస్యలపై కేంద్ర ఎస్టీ కమిషన్‌కు వినతి

ఉక్కునగరం: స్టీల్‌ప్లాంట్ ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల సంక్షేమ సంఘం నాయకులు కేంద్ర ఎస్టీ కమీషన్‌కు స్టీల్‌ప్లాంట్ సమస్యలను వివరించారు. విశాఖ జిల్లా పర్యటనకు విచ్చేసిన కమిషన్ సభ్యులు అనంత నాయక్‌ను సంఘం ప్రధానకార్యదర్శి బయ్యే మల్లయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ ఎస్. సత్యనారాయణ నేతృత్వంలో నాయకులు కలిసి వినతి పత్రం అందజేశారు. స్టీల్‌ప్లాంట్‌కు సొంత గనులు కేటాయించేలా కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని, స్టీల్‌ప్లాంట్‌ను ప్రభుత్వ రంగంలో కొనసాగేలా సహకరించాలని కోరారు. ప్లాంట్‌లో చీఫ్ జనరల్ మేనేజర్, విభాగాధిపతి స్థాయిలో ఏ ఒక్క ఎస్టీ అధికారి లేడని కమిషన్ దృష్టికి తెచ్చారు. జీవో నుంచి ఏఈ పదోన్నతుల్లో నోషనల్ సీనియార్టీ వర్తింపచేయాలని, ఏకలవ్య పార్కులో ఏకలవ్య, బిర్సా ముండా, కొమరం భీమ్ విగ్రహాలు ఏర్పాటు చేయాలని, ఎస్సీ, ఎస్టీ ఖాళీ పోస్టులు భర్తీ చేయాలని కోరారు. ఈ సందర్భంగా స్టీల్‌ప్లాంట్ సీఎండీ అతుల్ భట్, డైరెక్టర్ (పర్సనల్) ఎస్‌సీ పాండేలు స్టీల్‌ప్లాంట్ ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల కోసం తీసుకుంటున్న సంక్షేమ కార్యక్రమాలు, వారికి కల్పిస్తున్న సదుపాయాలను వివరించారు. కార్యక్రమంలో కమిషన్ అధికారులతో పాటు స్టీల్‌ప్లాంట్ జీఎం కె. సంజీవరావు, లైజన్ ఆఫీసర్ తిరుపతిరావు, సంఘం నాయకులు ఎల్.వి. రమణ, కె.వి. రత్నం, ఎం. గణేష్, ఎస్. మోహన్‌బాబు, డి. పుట్టారావు, పైడికొండలరావు తదితరులు పాల్గొన్నారు.


కేంద్ర ఎస్టీ కమిషన్ సభ్యులు అనంత నాయక్‌కు పుష్పగుచ్ఛం అందజేస్తున్న నాయకులు

దివ్యాంగులకు కృత్రిమ అవయవాలు పంపిణీ

కూర్మన్నపాలెం: ప్రధాని నరేంద్రమోది జన్మదిన వేడుకలు ఆదివారం సాయంత్రం వైజాగ్ ప్రొఫైల్స్ గ్రీన్‌సిటీలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర బీజేపీ అధ్యక్షురాలు దగ్గుపాటి పురందేశ్వరీ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. తొలుత గ్రీన్‌సిటీలోని శ్రీవారి ఆలయాన్ని దర్శించి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం స్వర్గీయ నందమూరి తారకరామారావు జ్ఞాపకార్థం విడుదల చేసిన 100 నాణెం నమూనాను ప్రారంభించడంతో పాటు గురుదేవ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గురుదేవ ఈ క్లినిక్-గ్రీన్‌సిటీ మెడికల్ సెంటర్ పేరుతో ఉచిత వైద్య ఆస్పత్రిని ప్రారంభించారు. ఈ సందర్భంగా పురందేశ్వరి మాట్లాడుతూ భారతదేశం ఆర్థిక శక్తిగా ఎదగడానికి మోదీ కృషి ప్రశంసనీయమన్నారు. అనంతరం పేదలకు చీరలు, దివ్యాంగులకు కృత్రిమ అవయవాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైజాగ్ ప్రొఫైల్స్ ఎండీ బండి సురేష్‌కుమార్, డైరెక్టర్ వీవీ కృష్ణారావు, రమేష్, చిన్న, సురేష్, జగదీష్, కొల్లి ఈశ్వరరావు, బీజేపీ నాయకులు కరణంరెడ్డి నర్సింగరావు, దీనంకొండ కృష్ణంరాజు, బాటా శ్రీను, మధుసూధనరావు, సునీల్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

పంచముఖ మహాగణపతిని దర్శించుకున్న పురందేశ్వరి : గాజువాక : ఎస్‌వీ ఎంటర్‌టైన్‌మెంట్స్ ఆధ్వర్యంలో పాతగాజువాక లంకా మైదానంలో ప్రతిష్ఠించిన 117 అడుగుల పంచముఖ మహాగణపతి విగ్రహాన్ని బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి ఆదివారం దర్శించుకున్నారు. విగ్రహ దర్శనానికి విచ్చేసిన ఆమెకు ఉత్సవ నిర్వాహకులు, అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం ఆమె ప్రత్యేక పూజలు చేశారు. ఉత్సవ నిర్వాహకుడు గణేష్‌ను అభినందించారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు మేడపాటి రవీంద్ర, గాజువాక కన్వీనర్ కరణంరెడ్డి నర్సింగరావు, నాయకులు దీనంకొండ కృష్ణంరాజు, గూటూరు శంకరరావు, బాటా శ్రీనివాస్, రోహిణి, పావని, భువనేశ్వరి తదితరులు పాల్గొన్నారు.


దివ్యాంగులకు కృత్రిమ అవయవాలను పంపిణీ చేస్తున్న పురందేశ్వరీ

అధ్వానంగా రహదారి


శీలానగర్ రోడ్డుపై ఏర్పాడిన గుంత

అక్కిరెడ్డిపాలెం: శీలానగర్ వికాస్ కళాశాల వైపు సరీ్వసు రోడ్డుపై ప్రమాదకరంగా గోతులు తేలడంతో స్థానికులు ఇబ్బందులు పడుతున్నారు. శీలానగర్ నుంచి గాజువాక వైపు వెళ్లే సర్వీసు రోడ్డు పూర్తిగా ప్రమాదకరంగా మారింది. వాహనాల రాకపోకలు నిలిచిపోయాయి. ఏడాది కాలంగా రహ దారి అధ్వానంగా ఉందని స్థానికులు ఆవేదన వ్య క్తం చేస్తున్నారు. శీలానగర్ నాతయ్యపాలెంలో పలు ట్రాన్స్‌పోర్టు కంపెనీలు ఉండడంతో భారీ వాహనాలు రాకపోకలు సాగిస్తుండడంతో రోడ్డు శిథిలావస్థనకు చేరిందని పలువురు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు సర్వీసు రోడ్డుకు మరమ్మతులు చేయాలని స్థానికులు కోరుతున్నారు.

వైద్య వ్యవస్థలో ఫార్మాసిస్టులు కీలకం


ర్యాలీ ప్రారంభిస్తున్న రిజిస్ట్రార్ ఆచార్య కృష్ణమోహన్

ఏయూక్యాంపస్: వైద్య వ్యవస్థలో ఫార్మాసిస్టులు కీలకమని ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య వి.కృష్ణమోహన్ అన్నారు. వరల్డ్ ఫార్మాసిస్టుల డేని పురస్కరించుకుని ఏయూ ఫార్మసీ కళాశాల ఆధ్వర్యంలో నిర్వహించిన అవగాహన ర్యాలీని ఆయన ఆదివారం ప్రారంభించారు. ఆర్‌కే బీచ్ నుంచి వైఎంసీఏ కూడలి వరకు ఏయూ ఫార్మసీ విద్యార్థులు, ఆచార్యులు ప్లకార్డులు పట్టుకుని సమాజంలో ఫార్మసిస్టుల ఆవశ్యకతను, వారి సేవలను తెలియజేస్తూ ర్యాలీ నిర్వహించారు. ప్రజల్లో అవగాహన కల్పించే విధంగా కార్యక్రమాన్ని నిర్వహించిన కళాశాల ప్రిన్సిపాల్, సిబ్బందిని అభినందించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఆచార్య వై.రాజేంద్ర ప్రసాద్, ఆచార్యులు, విద్యార్థులు పాల్గొన్నారు.

స్టీల్‌ప్లాంట్‌పై రాజకీయ పార్టీల వైఖరి ప్రకటించాలి


రైతు బజార్ వద్ద మాట్లాడుతున్న కార్పొరేటర్ గంగారావు

ఉక్కునగరం: స్టీల్‌ప్లాంట్ రక్షణకై రాష్ట్రంలోని అన్ని రాజకీయ పార్టీలు తమ కార్యాచరణ ప్రకటించాలని జీవీఎంసీ 78వ వార్డు కార్పొరేటర్ డాక్టర్ బి. గంగారావు డిమాండ్ చేశారు. సీపీఎం ఆధ్వర్యంలో జరుగుతున్న ఉత్తరాంధ్ర జిల్లాల బైక్ ర్యాలీ సందర్భంగా ఆదివారం ఉక్కునగరంలోని అన్ని సెక్టార్లలో బైక్ ర్యాలీ నిర్వహించారు. ఉక్కునగరం రైతు బజార్ నుంచి ర్యాలీ ప్రారంభించారు. ఈ సందర్భంగా గంగారావు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఉత్తరాంధ్ర జీవనాడి అయిన ఉక్కు కర్మాగారంపై చేస్తున్న అష్టదిగ్బంధానికి వ్యతిరేకంగా రాష్ట్రంలోని ప్రధాన రాజకీయ పార్టీలు ఎందుకు వ్యతిరేకించడం లేదని ఆయన ప్రశ్నించారు. రాష్ట్రంలోని అతి పెద్ద సంస్థ విశాఖ స్టీల్‌ప్లాంట్ రాష్ట్ర ఆర్థిక వ్యవస్థలకు అందిస్తున్న సహకారాన్ని మరిచి కేంద్రంలోని బీజేపీ జేబు పార్టీలుగా వ్యవహరించడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. ఉత్తరాంధ్రలో జరగతున్న బైక్ ర్యాలీకు ప్రజలు పెద్ద ఎత్తున సంఘీభావం తెలుపుతున్నారన్నారు. ఈనెల 29న ర్యాలీ ముగింపు సందర్భంగా బహిరంగ సభను జయప్రదం చేయాలని ఆయన కోరారు. సీపీఎం నాయకులు ఎస్. రామారావు, పి. శ్రీనివాసరాజు, ఐద్వా నాయకులు వేణు, టి. చిరంజీవి, డి.సిహెచ్. వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.


హౌసింగ్ బోర్డులో జెండా ఊపి బైక్ ర్యాలీని ప్రారంభిస్తున్న రామారావు

ఉక్కును ధారాదత్తం చేస్తే సహించం

పెదగంట్యాడ : విశాఖ ఉక్కును ప్రయివేటు వ్యక్తులకు ధారాదత్తం చేస్తే సహించమని సీపీఎం సీనియర్ నాయకుడు ఎన్.రామారావు అన్నారు.ఇందులో భాగంగా ఆదివారం పెద్ద ఎత్తున బైక్ ర్యాలీ నిర్వహించారు. హౌసింగ్ బోర్డు కాలనీ సీడబ్ల్యూసీ వద్ద ఈ ర్యాలీని సీపీఎం సీనియర్ నాయకుడు రామారావు ప్రారంభించారు. ఈ ర్యాలీ చిన కోరాడ, సీతానగరం, నడుపూరు, సిద్ధేశ్వరం, అయ్యన్నపాలెం, నెల్లిముక్కు గ్రామాలో ఉత్సాహంగా సాగింది. కార్యక్రమంలో యూనియన్ ప్రధాన కార్యదర్శి రామస్వామి, పాల అప్పలరెడ్డి, కె. శ్రీనివాసరావు, గురప్ప, కొవిరి అప్పలరాజు తదితరులు పాల్గొన్నారు.

వడ్లపూడిలో..

కూర్మన్నపాలెం : ఉక్కు పరిరక్షణ కోరకు రాష్ట్రంలోని అన్ని రాజకీయ పార్టీలు నడుంబిగించాలని 78వ వార్డు కార్పొరేటర్ , సీపీఎం నాయకులు డాక్టర్ బి.గంగారావు అన్నారు. ఈ మేరకు జీవీఎంసీ 87వ వార్డు పరిధి వడ్లపూడి ఉక్కు నిర్వాసితకాలనీలో ఆదివారం సీపీఎం ఆధ్వర్యంలో నిర్వహించిన బైకు ర్యాలీలో ఆయన పాల్గొన్నారు.

26 నుంచి సత్యసాయి జయంత్యుత్సవాలు

అగనంపూడి: శ్రీసత్యసాయి శత జయంత్యుత్సవాలను పురస్కరించుకొని ఈనెల 26వ తేదీ నుంచి 29వ తేదీ వరకు వ్యాసరచన పోటీలు నిర్వహించనున్నట్టు సత్యసాయి సేవా సమితి కన్వీనర్ జి.రామకృష్ణ, అగనంపూడి కన్వీనర్ విందుల వరహాలు పేర్కొన్నారు. అగనంపూడిలో నిర్వహించిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ శ్రీసత్యసాయి మార్గాలైన మానవతా విలువలతో కూడిన విద్యా విధానం విశిష్టతను తెలియజేస్తూ వ్యాసరచన పోటీలు నిర్వహించడం జరుగుతుందన్నారు. పోటీల్లో ఉన్నత పాఠశాలలు, కళాశాలల విద్యార్థులు పాల్గొవాలని వారు పేర్కొన్నారు. గత ఏడాది ఒక లక్షా 29 వేల మంది విద్యార్థులు ఈ వ్యాసరచన పోటీల్లో పాల్గొన్నారని తెలిపారు. వచ్చేనెల 15వ తేదీన మండల స్థాయి, 25వ తేదీన జిల్లా స్థాయి ఫలితాలు, నవంబర్ 5వ తేదీన రాష్ట్ర స్థాయి ఫలితాలు ప్రకటించి నవంబర్ 23న బహుమతులు ప్రదానం చేయనున్నారని వారు తెలిపారు.


మాట్లాడుతున్న సత్యసాయి సేవా సమితి కన్వీనర్ రామకృష్ణ

పలుచోట్ల అన్నదానం


భక్తులకు అన్నప్రసాదం వడ్డిస్తున్న తిప్పల వంశీరెడ్డి

కూర్మన్నపాలెం : వినాయక చవితి మహోత్సవాల్లో భాగంగా 87వ వార్డులోని పలు ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన గణపతి మండపాల వద్ద ఆదివారం అన్నసమారాధన కార్యక్రమాన్ని నిర్వహించారు. జీవీఎంసీ 87వ వార్డు పరిధి గణేష్‌నగర్‌లో స్వామి కల్యాణం, 90 ఫ్లాట్స్‌లో గణపతి హోమం, లక్ష్మీపురంకాలనీ, గుప్తావారి వీధి, దుగ్గపువానిపాలెం, అప్పికొండ వెలమ వీధి, టీ.జీ.ఆర్.కాలనీ, తిరుమలనగర్, కణితి గవర వీధి హనుమాన్ ఆలయం తదితర ప్రాంతాల్లో గాజువాక వైఎస్సార్‌సీపీ ఇంచార్జ్ తిప్పలదేవన్‌రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించి, అనంతరం అన్నసమారాధన కార్యక్రమాలను ప్రారంభించారు. కార్యక్రమంలో వార్డు వైఎస్సార్ సీపీ ఇంచార్జ్ కోమటి శ్రీనివాసరావు, బొడ్డ గోవింద్, కోమటీ రమాదేవి, నాగభూషణం, చంద్రశేఖర్, కాండ్రేగుల అప్పలనాయుడు, వడ్లపూడి ఈశ్వరరావు, కాండ్రేగుల కనకలక్ష్మి, బుగిడి రామలక్ష్మి, ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

సిద్దేశ్వరంలో అన్నదానం

పెదగంట్యాడ: అన్నిదానాల్లో కల్లా అన్నదానం మిన్న అని 74వ వార్డు కార్పొరేటర్ తిప్పల వంశీరెడ్డి అన్నారు. గణపతి నవరాత్రి ఉత్సవాలను శ్రీశ్రీశ్రీ సిద్దేశ్వర యూత్ ఫ్రెండ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సిద్దేశ్వరంలో ఘనంగా నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా ఆదివారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమాన్ని వార్డు కార్పొరేటర్ తిప్పల వంశీరెడ్డి, డీవీఆర్ స్టీల్‌ప్లాంట్ ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షుడు గల్లా శంకర్ సాయిరాం ప్రారంభించి, భక్తులకు అన్నప్రసాదాన్ని వడ్డించారు. ఈ కార్యక్రమంలో రమణారెడ్డి , పూతి పోతయ్యరెడ్డి, పూతి తాతారావు, మద్ది తాతారావు తదితరులు పాల్గొన్నారు.


వడ్లపూడి వద్ద అన్నసమారాధన కార్యక్రమంలో పాల్గొన్న తిప్పల దేవన్‌రెడ్డి

ఘనంగా రోటరీ పబ్లిక్ ఇమేజ్ సదస్సు


సదస్సును ప్రారంభిస్తున్న రోటరీ ప్రతినిధులు

ఏయూక్యాంపస్: రోటరీ క్లబ్ సామాజిక సేవా కార్యక్రమాలపై ఆదివారం ఒక హోటల్‌లో సదస్సు నిర్వహించారు. ప్రజల్లో సంతృప్తికరమైన భావాలను పెంపొందించే దిశగా సామాజిక సేవా కార్యక్రమాల నిర్వహణపై దీనిలో చర్చించారు. సదస్సును రోటరీ ప్రతనిధులు ప్రారంభించారు. అనంతరం రోటరీ క్లబ్ లు చేస్తున్న ప్రజా సేవా కార్యక్రమాలను విశాఖపట్నం రొటేరియన్ కిషోర్ కుమార్, నేతాజీ, వర్మరాజు వివరించారు. విజయవాడ రోటరీ జిల్లా గవర్నర్ రొటేరియన్ రావూరి సుబ్బారావు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై రోటరీ సేవల ప్రచారంలో అనుసరించాల్సిన వివిధ అంశాలను వివరించారు.ఆతిథ్యం వహించిన ఆ రోటరీక్లబ్ గ్రేటర్ విశాఖ అధ్యక్షులు పి.నాగరాజు మాట్లాడుతూ విశాఖనగరంలో జీవీఎంసీ పశువుల ప్రాంగణంలో ఉన్న ఆవులు, కుక్కలు వగైరాలకు ఆహారం అందిస్తున్నామని చెప్పారు. నగరంలోని ఒక మానసిక వికలాంగుల పాఠశాలకు సహకారం అందిస్తున్నారన్నారు. రక్త దాన శిబిరాల ద్వారా త్వరలో 400 యూనిట్ల రక్తం సేకరించబోతున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో రోటకీ క్లబ్ ప్రతినిధులు, సభ్యులు పాల్గొన్నారు.

శ్రావ్యంగా గాత్ర కచేరి



వసుధ రవి కచేరి

మద్దిలపాలెం: విశాఖ మ్యూజిక్ అకాడమి ఆధ్వర్యంలో మద్దిలపాలెం కళాభారతి ఆడిటోరియంలో ఆదివారం గాత్ర సంగీత విద్వాంసురాలు వసుధ రవి గాత్ర కచేరి శ్రావ్యంగా సాగింది. ఈ కార్యక్రమాన్ని రాజారావు, పేరాల బాలమురళి ప్రారంభించారు. అనంతరం వసుధా రవి తన గాత్రంతో ఖమాస్ రాగంలో, సిద్ధివినాయకం, నన్ను బ్రోవు తదితర కీర్తనలను ఆలపించారు.

డాక్టర్ సీఆర్ రావు దేశానికే గర్వకారణం

ఏయూక్యాంపస్: భారతదేశం గర్వించే వ్యక్తిగా ఆచార్య సీఆర్‌రావు ఎదిగారని ఏయూ రెక్టార్ ఆచార్య కె.సమత అన్నారు. ఏయూ స్టాటస్టిక్స్ విభాగంలో నిర్వహించిన డాక్టర్ సీఆర్ రావు ఎండోమెంట్ లెక్చర్ ను ఆమె ప్రారంభించారు. ముందుగా ఆచార్య సీఆర్ రావు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించా రు. ఆంధ్రవిశ్వవిద్యాలయం పూర్వ విద్యార్థిగా ఆయన వర్సిటీ చరిత్రలో సుస్థిర స్థానాన్ని సంపాదించుకున్నారన్నారు. ఆయనను స్ఫూర్తిగా తీసుకుని నేటితరం యువత ఉన్నతంగా రాణించాలని సూచించారు. కార్యక్రమంలో ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య వి.కృష్ణమోహన్, సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య కె.శ్రీనివాస రావు, విభాగాధిపతి ఆచార్య బి.మునిస్వామి తదితరులు ప్రసంగించారు.